# కథ లాంటి నిజం

చందు సోంబాబు
&
సి. భవానీ శంకర్

వాల్తేరు రైల్వే స్టేషను సందడిగావుంది జనంతో. అందులో ఓ అందమైన ఆడకూతురు ప్లాటు పారం మీద నిలుచుని విసుగ్గా చేతి గడియారం వంక చూసుకొని అందంగా తెలుగులో తిట్టుకొంది "వెధవ రైలు, ఇంకెంత లేపటికొస్తుందో."

స్టేషన్లో గంట మోగింది. పాసింజర్లు హడావిడిగా సామాన్లు సర్దుకొంటున్నారు. హౌరా ఎక్స్ప్రెస్ తన ఆలస్యానికి సిగ్గు పడుతూ ఆడపిల్లలా వచ్చి ప్లాటు పారం ప్రక్కన ఆగింది. ఆ అమ్మాయి గబగబ ఓ కంపార్టుమెంటులోకి ఎక్కింది. పోర్టరు సామాను తెచ్చి లోపల పడేశాడు. ఆ అమ్మాయి కదృష్టం కొద్దీ కిటికీ పక్క సీటు దొరికింది. ప్లాటు పారం మీదున్న జనంవంక చూస్తూ కూర్చుంది. టైంచూసు కొంది. ఇంకా ఇరవై నిమిషాల టైముంది.

ఇంజన్ నీళ్ళు పోసు కొంటుంది. గార్డు క్యాంటీన్ దగ్గర కాఫీ తాగుతున్నాడు.

"ఎవరైనా కాఫీ తెచ్చిపెడితే బాగుండును" అనుకొంది. మరంతలోనే అలా తెచ్చేవాళ్ళెవరూ లేరని గుర్తు తెచ్చుకొంది. "ఛీ ఛీ తనొక్కతే బందరు వరకూ పోవాలి. వంటరిగా! అమ్మో? ఆ సామ్రాజ్యాన్ని రమ్మన్నా పోయేది!? అన్నలుతను పొరపాటు చేసింది. రేపు అందరితో పాటు పోయేదానికంత తొందర పడినందుకు ఈ శస్తి జరగాలనుకొంది తన వంటరి తనాన్ని గుర్తుకు తెచ్చుకొంటు.

పైన ఎవడో సకిలించిన చప్పుడు. తలెత్తి చూసింది.

ఓ పడుచు కుర్రాడు చిలిపిగా నవ్వాడు.

"ఛీ పాడు," అనుకొంది సిగ్గుగా.

ఎదురు బెర్తు వంక చూసింది. ఓ బెజవాడ కొండంత షావుకారు ముగ్గురి స్థలం ఆక్రమించాడు. ముక్కు పొడెం దట్టంగా పట్టించి అది చాలకన్నట్టు చుట్ట గుప్పు గుప్పుమనికాలుస్తున్నాడు. అతని పక్కనో పెద్ద మనిషి కూర్చున్నాడు ఆడకూతురు తెలివిగా తన పక్కనెవరూ కూర్చోకూడదన్న భావంతో తన రెక్సెన్ సూట్ కేసు నుంచింది బెర్తు మొదలని మాత్రం ఓ నడి వయసుకుడు నిద్రపోతున్నాడు.

పై నుండి సిగరెట్టు యాష్ పడింది. వళ్ళు మండి కోపంగా పైకి చూసింది. పడుచు కుర్రాడు చిలిపిగా నవ్వేడు.

(బుద్ధి లేకపోతేసరి) రుసరుస లాడింది.

"ఆపిల్స్ బత్తాయ్, కమలా" పళ్ళ వాడు అరుస్తున్నాడు.

"ధర్మం తల్లీ" ముష్టి వాళ్ళగోల.

"ఛీ ఛీ పాడు మనుషులు" అను కొంది.

బెజవాడ కొండ పలకరించేడు "ఏదే వూరు పిల్లా?"

జీర పోయిన ఆ కంఠం వినే సరికి ఆడకూతురికి లోపల దెవిలినట్టయింది.

"నిన్నే" మళ్ళీ పలకరించేడు.

"బందరు" అంది ఘుక్తి సరిగా.

"మీ నాన్న పేరేంటి? ఏం చేస్తుంటాడు"

అరికాలి మంట నెత్తి కెక్కింది. "ఎవరైతే నీకే. వల్లకాట్లో రామ భద్రయ్య" అంది కోపంగా. అసలు మర్యాదా పాడు లేకుండా మాట్లాడే సరికి పై నుండి హి హి హి నవ్వులు. "మానర్స్ లెస్ బ్రూట్స్" అనుకొంది.

ప్లాటుపారం వంక చూసి అదిరి పడింది. "అతను వచ్చాడు ...సుబ్బారా వొచ్చాడు" అనుకొంది. కంపార్టు మెంటు దగ్గరికి రానేవచ్చాడు. చూడనట్టు తల తిప్పుకొంది. అతను పైకి వెళ్ళాడు.

వున్నకొద్దీ రద్దీ ఎక్కువవుతోంది. ఆడపిల్లల కోసం స్టేషను కొచ్చిన మగవాళ్ళని చూసి "పూర్ క్రీచర్స్" అను కొంది.

"సుబ్బారావు కనబడితే బావుండును" అని కూడా అనుకొంది. పై నుండి మళ్ళీ మాష్ పడింది.

"ఏమ్ కళ్ళు కనబడ్డంలేదా?" అడిగింది తీక్షణంగా, అదే యూనివర్శిటీ రోడ్డైయుంటే చెప్పుతో కొట్టే దాన్ని అన్నట్టుగా

"యామై డిస్టర్బింగ్ యూ?" అన్నాడు నవ్వుతూ.

("        ") రుసరుస లాడింది.

"మీ కభ్యంతరం లేకపోతే మీ సీటు నా కివ్వండి."

"తెలివికి సంతోషించాను" అంది.

"థాంక్స్" అన్నాడు.

enco PROCESS
COLOUR, HALFTONE LINE &
CINEMA SLIDES BLOCK MAKERS
4-4-242/1 Opp : BOMBAY LODGE
SULTAN BAZAR HYDERABAD - 1

పురిమి చూసింది.

అతను నవ్వేడు సన్నగా, అందంగా,

బెజవాడ కొండ గాడూ నవ్వేడు.

పెద్ద రాయి వాటిదేవన్నా దొరికితే వాడి బుర్ర రామ కీర్తన పాడించాలన్నంత కోపం వచ్చిందాడకూతురికి. కొత్త చుట్ట వెలిగించి రైలింజన్లా పొగ వదులుతున్నాడు. పొగ తన మీదకి రావడం చేత ముక్కుకి పవిట కొంగు అడ్డుపెట్టు కొంది.

(పాడు మగాళ్ళు. ఆడదంటే ఎంత లుసు. అసలు ఆడది లేకపోతే బోడిగాళ్ళ పాట్లు తెలిసొచ్చేవి.)

సూట్ కేసు సర్దుకోబోయి వులిక్కిపడింది నడి వయసుకుడిచెయ్యి 'చీ పాడు' తన నడుంమీదుంది. వాడ్ని లేపి చడా మడా తిట్టి ఆ లెంపా ఈ లెంపా ఎడ పెడా బాదాలనుకొంది. నా లాటి కూతుళ్ళడజను మందుండి వుంటారు. గాడిద కదేం పనను కొంది. ఆడ పిల్ల వంటరిగా ప్రయాణం చేస్తుంటే సాయం చెయ్యాల్సింది పోయి వెధవ పన్లు వీళ్ళనూ.

అప్పుడే ఓ పిప్పళ్ళ బస్తా ఎక్కింది. ఆడకూతు రులిక్కిపడింది. నడి వయసుకుడ్ని లేపి వాడ్ని మింగేసేలా చూస్తూ "కుర్చోడానికే చోటు లేక చస్తుంటే మహా వేశావుగాని పడకలే (చిట్టి తండ్రీ) అంది తన పక్కనే కూర్చున్న ఆ శాల్తీని చూసిన ఆడ కూతురికి కంపర మెత్తింది. చమట కంపు, పొగాకు నములుతోంది. "స్నానం చేసి ఎన్నాళ్ళయిందో గోడవ" అనుకొంది.

ఎదుటి బెర్తుమీద స్థూల కాయుడు—ఈ పిప్పళ్ళ బస్తా మొగుడు పెళ్ళలయుంటే అద్భుతంగా వుండేదను కొంది.

"హల్లో లతా!" అన్న పిలుపుకులిక్కిపడింది.

'లా' స్టూడెంటు ప్రకాసిగాడు తన బ్యాచితో ప్లాటుఫారం మీద చేరేడు. ఆడ కూతురి పేరు లత.

లత మొహం మీద గుప్పుమని సిగరట్టు పొగ వూదేడు పెకాసి గాడు.

"సచ్చినోడు, తను కనబడితే చాలు. సిగరట్టు పొగ మొహం మీద కొదలందే వదల్డు."

వాచీ వంక చూసుకొంది. ఇంకా పది నిమిషాలుంది టైము.

"ఎలా భరించడం ఈ మూర్ఖుల్ని" లతకి కన్నీళ్ళొచ్చేయి. క్యాంటీన్ దగ్గర సుబ్బారావు కాఫీ తాగుతున్నాడు.

లత కళ్ళు మెరిశేయి. సన్నగా నవ్వుకొంది. ఎందుకో అతనప్పుడే లత వంక చూసేడు.

సుబ్బారావు తనంటే పడి ఛస్తాడని తెలుసు. గర్ల్సు హాస్టల్ చుట్టూ తిరుగుతుంటాడనీ తెలుసు. బీచ్ కెళ్ళి నప్పుడు క్వాలిటీ రెస్టారెంట్లో కాఫీ తాగుతుంటే పక్క కుర్చీలో కూర్చుంటం తెలుసు. అంతకంటే అతను నాల్రోజుల క్రితం రాసున్న ప్రేమ ఉత్తరంవల్ల సుబ్బారావు మనసూ లతకి తెలుసు.

లత సన్నగా నవ్వింది. అతని చేతిలోకప్పు కాస్తుంటే క్రిందికి జారిపోను. మెల్లగాముసి ముసిగా నవ్వుకొంటు కంపార్టుమెంటు ముందుకి వచ్చాడు. లత మళ్ళీ నవ్వింది. సుబ్బారావు మైనంలా కరిగిపోయాడు అతనలా కరిగిపోతున్న విషయం గ్రహించేసిందాడకూతురు. లత మళ్ళీ నవ్వింది.

"సుబ్బారావుగారూ!" పిలిచిందతన్ని

"హి హి ఏమిటండీ!" అడిగేడు విండో దగ్గరకొచ్చి.

"మీరువూరు వెళ్ళడం లేదా!" అతనూరు వైజాగేనని లతకి తెలుసు. కానీ అడిగింది.

"అబ్బే మా వూరిదేను" అన్నాడు.

"ఓహ్! ఏమండీ మరేమీ అనుకోకపోతే చిన్న సాయం చెయ్యరూ?" అడిగింది గోముగా, ముద్దుగా, అతనికి మత్తెక్కలా.

"అయ్యబాబోయ్ మరి తొందరగా

(మిగతా 19వ పేజీలో)

తెల్ల మచ్చలకు

ఉచిత చికిత్స

కష్టానికి ఫలందక్కకుండా పోదని విజ్ఞులు అంటూవుంటారు. ఏళ్లతరబడి చేసిన నిరంతర పరిశోధనవలన తెల్ల మచ్చలను పూర్తిగా నివారించే ఔషధం సోమరాజీని తయారు చేయగలిగారు.

మూడు రోజులలోనే తెల్లమచ్చల రంగు తిరిగి అతిస్వల్పకాలంలో ఆ మచ్చలు సమూలంగా శాశ్వతంగా తొలగి పోగల శక్తి వంతమైన ఔషధమిది. ఒకసారి వాడిన మీకే తెలియగలదు. వేలాది ప్రజలు వాడి బాగుపడినారు. ప్రచారంకోసం ఒకసీసా మందు వుచితంగా యివ్వగలం. వెంటనే వ్రాయండి నకిలీలనుచూసి మోసపోకండి.

Bharat Chikitsa Kendra (P.O.)
Katri Sarai (Gaya) India

అద్భుతమైన వరి

వివరములకు:

25 Ps. స్టాంపు పంపవలెను

బాబూన్ సీడ్ ఫారమ్స్

(P. O.) పోతునూరు (ఏలూరు తా.)

తెల్ల వెంట్రుకల నివారణ

మా గురించి మేము పొగడుకోవడం మాకు గిట్టదు. మా కేశరంజన్ పరిమళ ఆయుర్వేద తైలం వాడినయడల తెల్ల వెంట్రుకలు నల్లబడగలవు. తిరిగి తెల్ల వెంట్రుకలు రావు. మనోశక్తిని, కంటి చూపును పెంచును. వాడినవారు వేలాది ప్రజలు బాగుపడినారు. నమ్మకం కుదరనిచో డబ్బు వాపసు ఇవ్వబడును.

Bengal Ayurved Bhavan
P. O. Katrisari (Gaya)

"అయాం వెరీసారీ మిస్టర్ పుల్లారావ్" అన్నాను

"ఏం?" పుల్లారావు అదోలా చూశాడు నావైపు.

"ఏంలేదు—ఉదయం ఆ టెలిగ్రాం ఇచ్చింది నేనే!" అసలు విషయం చెప్పేశాను. ఒడికి కోపం వస్తుందనుకొన్న నేను అతడి చిరునవ్వు చూచి నిర్ఘాంత పోయాను.

"అయాం వెరీసారీ బ్రదర్!" పుల్లారావు గొంతు సవరించుకొన్నాడు. "ఆ విషయం నాకు తెలుసు. ఈ పార్టీ అంతా నీ టెలిగ్రాం ఆధారం చేసుకొని ఏర్పాటు చెయ్యలేదు" అన్నాడు.

సముద్రం అంత ఆశ్చర్యంలో మునిగిపోయాను

మళ్ళీ పుల్లారావే చెప్పాడు.

"ముందర నీ టెలిగ్రాం చూచి నిజమే ననుకొన్నాను. నువ్వు వీళ్ళందర్నీ ఆహ్వానించటానికి వెళ్ళినప్పుడు, మరొక టెలిగ్రాం వచ్చింది అప్పుడే అనుమానం వచ్చి చూస్తే అందులో హైదరాబాద్ నుంచి ఇచ్చినట్లుగా వుంది. అప్పుడే తెలిసింది. మొదటి టెలిగ్రాం నీదని! పుల్లారావు జేబులోనుంచి రెండు కవర్లుతీసి నాచేతి కిచ్చాడు.

రెండూ తెరచి చూశాను. రెండింటిలోనూ ఒకటే విషయం వుంది. అయితే ఒకదాంట్లో మాత్రం పూనా నుంచి టెలిగ్రాం ఇచ్చినట్లుగా వ్రాసివుంది ఇంతకీ—ఏప్రిల్ ఫూల్ అయింది నేనా—?

ఆశ్చర్యంలోనుంచి తేరుకొనకుండానే టేబిల్ మీద టీలు వచ్చి నిలిచాయి. పొగలు కక్కుతూ. ★

## కవి సమ్మేళనం

నవ్య సాహితీ సమితి ఆధ్వర్యాన ఉగాది సందర్భంగా వై. యం.సి.ఏ.లో కవిసమ్మేళనం జరుపబడింది. న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావుగారు అధ్యక్షత వహించారు

కవి సమ్మేళనంలో శ్రీయుతులు డా॥ దివాకర్ల వెంకటావధాని, డా॥ అరిపిరాల విశ్వం, బోయి భీమన్న, పోతుకూచి సాంబశివరావు, శశాంక, డా॥ సి నారాయణ రెడ్డి, శశిశ్రీ, గుంటూరు శేషేంద్ర శర్మ తదితరులు పాల్గొని వారివారి కవిత్వాన్ని వినిపించి సభను ఆనందింపజేశారు.

( 10వ పేజీ తరువాయి)

చెప్పేయండి. టైం అయిదు నిమిషాలే వుంది" తొందర చేశాడు సుబ్బారావు.

"నాకీ కంపార్టు మెంటులో బాగాలేదు"

"అయితే త్వరగా మారండి"

"టికట్ ఛైంజి చెయ్యండి సెకండ్ క్లాసుకి" అని టికట్ ఇచ్చి డబ్బు ఇవ్వబోయింది. అవుతే సుబ్బారావు అప్పటికే పరుగెత్తుకెళ్ళిపోయాడు. లత నవ్వుకొంది సుబ్బారావు రెండు నిమిషాల్లో పరుగెత్తుకొచ్చాడు. లత డబ్బు లివ్వబోయింది.

"అబ్బెబ్బె భలే వారే ఫర్లేదువుంచండి" అన్నాడు. లత కంపార్టుమెంటు దిగుతూ "నా సామాను" అంది.

సుబ్బారావు కూలీకోసం చూసేడు. లేరు.

"ఏదో చూపండి. నేను తీసుకొస్తాను" అన్నాడు.

లత చూపించింది.

సుబ్బారావు రెక్సిన్ బాక్సు తీసుకొస్తుండగా, అప్పర్ బెర్తు మీదున్న పడుచు కుర్రాడు హాచ్ మని తుమ్మాడు. పిప్పళ్ళ బస్తా బుగ్గలు నొక్కుకొంది. నడి వయస్కుడు బాధగా చూసేడు స్థూల కాయుడు కోపంగా వురిమేడు. రెపటలాటి పెద్ద మనిషి చిద్విలాసంగా నవ్వేడు ప్లాటు ఫారం మీద పెకాసీ గాడు ఆశ్చర్యంగా చూస్తున్నాడు

తలుపు దగ్గర నిలబడి "థాంక్స్" అంది.

సుబ్బారావు కరిగిపోయాడు. అలా కరిగిపోతూనే పిలిచేడు "లత గారూ"

"ఊ ఏమిటి?" అంది.

"మళ్ళీ ఎప్పుడొస్తారు?" అడిగేడు

"నెలాఖరుకు"

"నెలే?" నీరయిపోయాడు సుబ్బారావు

ఆ అమ్మాయి నవ్వింది. సుబ్బారావు నీళ్ళు నమిలేడు గార్డు విజిల్ వేశాడు. రైలు కూత వేసింది. పచ్చ లైటు గాలిలో వూగింది. సుబ్బారావు చెయ్యి గాలిలో వూగింది. లత నవ్వింది అందంగా లత డోర్ మూసి బెర్తు మీద వాలిపోతూగట్టిగా నిట్టూర్చింది. హౌరా ఎక్స్ ప్రెస్ నిట్టూర్పులు విడుస్తూ వేగాన్ని అందుకొంటుంది.

# వలపు-పిలుపు

రచన:
యిప్పిలి నాగేశ్వరరావు

నన్ను చేరుమా ఓ చెలీ
ప్రియురాలిగా నా కౌగిలి
ఎన్నాళ్ళీ కన్నుల బాసలు
ఎన్నేళ్ళీ మౌనపు తెరలు
తెరలు తొలిగే మార్గంచూడు.
జరిగిపోయిన జాప్యం వీడు

అందమైన నీ కన్నుల చూపులు
నేర్పెను నాకు ఏ వో వలపులు
పులకరించె నా తనువంతా
పలుకరించమని ఆశలతో

ముద్దులొలుకు నీ నడకల సవ్వడి
ప్రతిధ్వనించెను హృదయంలో
మధురమైన నీ గాన స్వరములో
పరవశమయ్యెను నా మనసు

ఎన్నో ఆశలు వాలోరేపి
చేరవు చెంతకు ఎందులకు
అన్నీ అడియాసలు చేసి
జీవితాన్నే ఎడారి చేయకు

యదలలో తాపందాగకున్నది
వయసున పరువంపొంగుచున్నది
నిరీక్షణలో నను పరీక్షచేయక
కటాక్షించినను చేకొనుమా
నన్ను చేరుమా ఓ చెలీ
ప్రియురాలిగా నా కౌగిలి.